



# కరపత్రం

SINCE 2014

గురువారం జూన్ 12 2025 | సంపుటి :0 | సంచిక :237 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## ప్రధానితో భేటీ కావాలంటే ఆర్టీపీసీఆర్ టెస్టు తప్పనిసరి!



2లో..

- దేశంలో కరోనా కేసులు 7వేలు దాటడంతో ప్రధాని నరేంద్రమోదీని కలిసే మంత్రులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

## జమ్మూకశ్మీర్‌లో చేపట్టే ప్రాజెక్టుల్లో నిల్వ సామర్థ్యం పెంపు..!



2లో..

- కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌కు షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. జమ్మూకశ్మీర్‌లో నూతనంగా చేపట్టనున్న ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న అంచనాల కంటే నీటి నిల్వ సామర్థ్యం పెంచవచ్చని కేంద్రం పేర్కొంది.

# నా వద్ద ఉన్న శాఖలనే కొత్త మంత్రులకు ఇస్తా

తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయింపులపై క్లారిటీ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. తన వద్ద ఉన్న శాఖలనే కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. మీడియాతో చిట్ చాట్ లో భాగంగా మంత్రుల శాఖలపై క్లారిటీ ఇచ్చారు.



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద హోం, మున్సిపల్, విద్య, క్రీడలతో సహా 11 శాఖలు ఉన్నాయని, కొత్త మంత్రులకు ఈ శాఖల నుంచే కేటాయిస్తారని తెలిపారు.
- దీంతో పాత మంత్రుల శాఖల్లో మార్పు ఉండదని స్పష్టమైంది.
- హైదరాబాద్‌కు రాగానే పోర్ట్‌ఫోలియోలు కేటాయిస్తామని పేర్కొన్నారు.
- మంత్రివర్గ విస్తరణ, కొత్త శాఖల కేటాయింపు కోసం ఢిల్లీ వెళ్లారన్న ఊహాగానాలను సీఎం కొట్టిపారేశారు.
- కర్ణాటక, తెలంగాణలో కుల గణన విజయంపై చర్చించేందుకే ఢిల్లీ వచ్చానని చెప్పారు.
- ఇటీవలే తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ జరిగిందని, కొత్తగా వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరికి మంత్రి పదవులు కేటాయించారని తెలిపారు.
- వారికి ఏ శాఖలు కేటాయిస్తారనే దానిపై సీఎం స్పష్టత ఇచ్చారు.

2లో..

## కాళేశ్వరం డాక్యుమెంట్లన్నీ బయటపెడతా: సీఎం రేవంత్‌రెడ్డి

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

2లో..

# కాళేశ్వరం కమిషన్ ఎదుట ముగిసిన కేసీఆర్ విచారణ

- కాళేశ్వరం కమిషన్ విచారణకు భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరయ్యారు.
- బీఆర్కే భవన్‌లో జస్టిస్ పీసీ ఘోష్ కేసీఆర్‌ను ప్రశ్నించారు.
- కాళేశ్వరం ప్రాజెక్టు రీ-ఇంజనీరింగ్, ఆనకట్టల నిర్మాణం, ఒప్పందాలు, కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, నీటి నిల్వలపై విచారణ జరిగింది.
- ఇప్పటివరకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ 114 మందిని విచారించింది.
- గతంలో మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావులను కూడా కమిషన్ విచారించింది.

2లో..



## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించిన కేసీఆర్


ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు.



2లో..

## రక్షణశాఖ సహకారంతో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు

శ్రీశైలం ఎడమ కాలువ సొరంగం పనుల పునరుద్ధరణకు సిద్ధమవుతున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



హైదరాబాద్: శ్రీశైలం ఎడమ కాలువ సొరంగం పనుల పునరుద్ధరణకు సిద్ధమవుతున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మిగిలిన 9కి.మీ సొరంగం పనులు వచ్చే రెండేళ్లలో పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఇవాళ రక్షణ మంత్రిత్వశాఖతో జరిగిన భేటీలో ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ నుంచి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయడానికి సహకారం కావాలని కోరగా..

## ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారు



ములుగు: గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని హైకోర్టులో 4 పిటిషన్లు



2లో..

తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టులో నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి.

# సంపాదకీయం

## జాతిని నడిపిస్తున్న ఆలోచనే మోదీ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఆయన పాలనను పర్యాలోచన చేస్తే భారత రాజకీయాల్లో మోదీ రంగప్రవేశం తర్వాత కొత్త శకం మొదలైందని అనిపిస్తుంది. పీవీ నరసింహారావు ప్రధానమంత్రి అయిన తర్వాత ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడంతో ఒక ఆర్థిక వ్యవస్థగా దేశం రూపురేఖలు మారినట్లే, మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఒక రాజకీయ, సామాజిక వ్యవస్థగా దేశం తీరుతెన్నులు మారాయన్న అభిప్రాయం కలుగుతుంది. పీవీ ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల ప్రభావం ప్రతి రంగంలోనూ ఇప్పుడు కనపడుతోంది. మనుషుల జీవన ప్రమాణాలు మాత్రమే కాదు, మానవ సంబంధాలు కూడా మారిపోయాయి. మార్కెట్ శక్తులు మనిషి ఆలోచనలను పసిగట్టి తమకు అనుకూలంగా మార్చుకునే పరిస్థితి ఏర్పడింది. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు పెరిగిపోయాయి. నరేంద్ర మోదీ ఈ పరిస్థితుల్లో దేశ రాజకీయాల్లోకి ప్రవేశించారు. మార్పుకు చోదకశక్తిగా తనను తాను ప్రకటించుకున్నారు. మోదీ మార్కెట్‌ను సృష్టించలేదు. మార్కెట్‌కు అనువుగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. దేశంలో పెరుగుతున్న యువ జనాభా, టెక్నాలజీ, ముఖ్యంగా సోషల్ మీడియా విప్లవం, పట్టణీకరణ దేశ రాజకీయ క్రీడ స్వరూప స్వభావాలను మార్చి వేశాయి. ఈ క్రీడలో మోదీ నిష్ణాతుడుగా నిరూపించుకున్నారు. పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను కొనసాగిస్తూనే రాజకీయ, సామాజిక వ్యవస్థలపై పట్టు బిగించడం ప్రారంభించారు. క్రమంగా దేశ రాజకీయాలన్నీ తన చుట్టూ తిరిగేలా చేసుకున్నారు. మోదీ ప్రభావాన్ని ఎలా ఎదుర్కోవాలా అన్న మీమాంసలో ప్రతి రాజకీయ పార్టీ పడే పరిస్థితి ఏర్పడింది.

సామాజిక వ్యవస్థలపై, సామూహిక చేతనపై ఒక బలమైన భావజాలం ప్రభావం చూపేందుకు మోదీ కారణమయ్యారు. ఇద్దరు వ్యక్తులు ఈ దేశం గురించి మాట్లాడుకుంటే నరేంద్రమోదీ అన్న వ్యక్తి పేరు దొర్లక తప్పని పరిస్థితిని ఆయన కల్పించారు. మోదీ దుర్మార్గుడని తీర్మానిస్తూ బలంగా ద్వేషించే వారు ఒక వర్గం అయితే, మోదీ అంతటి దేశభక్తుడు, జాతీయవాది మరొకరు లేరని బలంగా ఆరాధించేవారు మరో వర్గంగా చీలిపోయారు. తనను విమర్శించినా విస్మరించలేని పరిస్థితిని మోదీ కల్పించుకున్నారు. 'బలమైన నాయకులు సాధారణంగా జాతీయవాదాన్ని తమ రాజకీయంగా ప్రకటిస్తూ తమ చుట్టూ ఒక వ్యక్తిగతమైన ఆకర్షణను సృష్టించుకుంటారు. ఈ దేశ సమస్యల్ని పరిష్కరించగల సామర్థ్యం తమకే ఉన్నదని, తామేది చేసినా దేశం కోసమే చేశామనే అభిప్రాయాల్ని కల్పించే ప్రయత్నిస్తారు. ప్రజాస్వామ్యం పట్ల అవిశ్వాసం ఉన్నా, తాము ప్రజాస్వామికంగానే వ్యవహరిస్తున్నామని జనం భావించేలా చేస్తారు..' అని ప్రముఖ బ్రిటిష్ జర్నలిస్టు గిడియన్ రాక్ మన్ అన్నారు. నిజానికి ఈ విశ్లేషణ మోదీకి మాత్రమే కాదు, దేశంలో అనేకమంది నేతలకు కూడా వర్తిస్తుంది. అయితే మోదీ ప్రభావం ఇప్పటి వరకూ మన దేశం చూసిన నేతలకంటే విస్తృతమైనదే కాదు, భిన్నమైనది కూడా. తాను అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలైనా తన ఆమోదయోగ్యత, ప్రభావం తగ్గలేదని మోదీ నిరూపించుకున్నారు. అలా తగ్గలేదని నిరూపించుకునేందుకు ఆయన మొత్తం పార్టీ వ్యవస్థనూ, ప్రభుత్వ యంత్రాంగాన్నీ మాత్రమే కాదు, అనేక సంస్థల్నీ, వ్యక్తుల్నీ, మీడియాను ఉపయోగించుకుంటుండవచ్చు. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ రాకపోయినా ఇవాళ పార్టీ మొత్తం తన చుట్టూ కేంద్రీకృతం కావడమే కాదు. తన మిత్రపక్షాలుగా భావిస్తున్న వారిని కూడా తన చుట్టూ దృష్టి సారించేలా చేసుకోగలిగారు. అంతేకాదు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ ఆత్మరక్షణలో పడిపోయి తనను నిత్యం విమర్శించకుండా ఉండలేని పరిస్థితిని కల్పించుకున్నారు. అయిష్టంగానైనా కొన్ని పార్టీలు భజన చేసే పరిస్థితి కల్పించుకున్నారు. అలా చేసుకోగలగడమే ఆయన బలమైన నాయకత్వ లక్షణానికి నిదర్శనం.

బలమైన చర్యలు తీసుకోని వారు బలమైన నాయకులు కాలేరు. ఒక్కోసారి ఆ బలమైన చర్యలు బెడిసికొట్టవచ్చు, కాని ఆ పరిస్థితులను కూడా తనకు అనుకూలంగా తిప్పుకుని వ్యతిరేకతా పవనాలకు ఎదురొడ్డి పైకి లేవగల శక్తి తనకున్నదని మోదీ రుజువు చేసుకున్నారు. గత 11 సంవత్సరాలలో మోదీ ఎంతో ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొన్నారు. పెద్ద నోట్ల రద్దు వల్ల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది. రెట్టింపు కంటే ఎక్కువ ధరలకు రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేశారన్న విమర్శల్ని ఎదుర్కొన్నారు. వేలాది రైతులు

# నా వద్ద ఉన్న శాఖలనే కొత్త మంత్రులకు ఇస్తా

మొదటిపేజీ తరువాయి
సీఎం దగ్గర హోం శాఖ, మున్సిపల్, విద్య, క్రీడలు సహా 11 శాఖలు ఉన్నాయి. ఈ శాఖల నుంచే కొత్త మంత్రులకు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో పాత మంత్రుల శాఖల మార్పు లేనట్లేనని తెలుస్తోంది. హైదరాబాద్ వచ్చిన వెంటనే పోర్ట్ ఫోలియోలు అలాట్ చేయనున్నట్లు తెలిపారు.

మంత్రి వర్గ విస్తరణ, కొత్త శాఖల కేటాయింపు లో భాగంగా సీఎం ఢిల్లీకి వెళ్లారన్న ఊహాగానాలను కొట్టిపడేశారు. తాను ఢిల్లీకి వచ్చింది కర్ణాటక, తెలంగాణ లో కులగణన సక్సెస్ అయిన విషయాన్ని పంచుకోవడానికేని చెప్పారు సీఎం రేవంత్.

తెలంగాణలో ఇటీవలే మంత్రి వర్గ విస్తరణ చేపట్టిన విషయం తెలిసిందే. కొత్తగా వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి లకు మంత్రి పదవులు కేటాయించగా... వారికి ఏ శాఖ ఇస్తారనే ఊహాగానాలు పెరిగిన వేళ సీఎం క్లారిటీ ఇచ్చారు.

**తెలంగాణకు ప్రధాన అడ్డంకి కిషన్ రెడ్డి.. ప్రధాన శత్రువు కేసీఆర్ కుటుంబం:**

మీడియాతో చిట్ చాట్ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రధాన అడ్డంకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డినే అని అన్నారు. అదే విధంగా తెలంగాణకు కేసీఆర్ కుటుంబమే ప్రధాన శత్రువని విమర్శించారు. కిషన్ రెడ్డి, కేసీఆర్ ఒక్కటేనని ఈ సందర్భంగా అన్నారు.

**నేను ఉన్నంత వరకు కేసీఆర్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ లోకి ఎంట్రీ ఉండదు:**

కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని చెప్పిన కవిత మళ్లీ ఆ గ్రూప్ తో ఎలా కలిసిందని సీఎం రేవంత్ ప్రశ్నించారు. దెయ్యాలున్నాయని చెప్పి ఆ గ్రూప్ తోనే కమిషన్ విచారణకు పోయిందని విమర్శించారు. దెయ్యాల్లో ఆమెకూడా భాగం అయిందా? అని ప్రశ్నించారు. వాళ్లందరూ ఒక్కటేనని, వాళ్లను ఎవరూ పట్టించుకుంటలేరనే అందరు కలిసి కొత్త చర్చకు తెర లేపారని అన్నారు.

కవిత కాంగ్రెస్ లో చేరుతుందనే ఊహాగానాలను కొట్టిపారేశారు సీఎం రేవంత్. కవిత కొత్త పార్టీ పెట్టుకుంటుందేమో.. కాంగ్రెస్లో ఎందుకు చేరుతదని ప్రశ్నించారు. తాను ఉన్నంత వరకు కేసీఆర్ కుటుంబానికి కంగ్రెస్ లోకి ఎంట్రీ లేదని ఈ సందర్భంగా అన్నారు సీఎం.

## రక్షణశాఖ సహకారంతో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు

మొదటిపేజీ తరువాయి
అంగీకరించినట్టు చెప్పారు. శ్రీశైలం పులుల సంరక్షణ కేంద్రంగా ఉన్నందున హెలికాప్టర్ సర్వే చేసి.. తదుపరి పనులు మొదలు పెట్టాలని చూస్తున్నామన్నారు. ఆర్మీలో ఉన్న కల్నల్ పరీక్షిత్ మెహరా, సరిహద్దు రోడ్డు సంస్థమాజీ డీజీ జనరల్ హర్పాల్ సింగ్‌ను డిప్యూటేషన్‌పై తెలంగాణకు పంపేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. పరీక్షిత్ మెహరాను ప్రత్యేక కార్యదర్శిగా, జనరల్ హర్పాల్‌సింగ్‌ని గౌరవ సలహాదారుగా తీసుకుంటున్నామని తెలిపారు. వీరిద్దరి సహకారంతో రాష్ట్రంలో చేపట్టిన అన్ని సొరంగాల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. డెన్మార్క్ నుంచి అత్యాధునిక ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పరికరాలు తీసుకొస్తున్నామని వివరించారు. వీటి ద్వారా 44 కి.మీ మొత్తం సొరంగం భూమిపై నుంచే.. భూమి లోపల కిలోమీటరు వరకు పరిస్థితి తెలుసుకుని తదుపరి చర్యలకు ఉపకరిస్తుందన్నారు. ఈ సర్వే ద్వారా సొరంగం వాస్తవ పరిస్థితి అంచనా వేయొచ్చన్నారు. హెలికాప్టర్‌కు లైడార్ కూడా ఏర్పాటు చేసి సర్వే చేస్తామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి వివరించారు. వైమానిక దళ హెలికాప్టర్లు, పవన్ హన్స్ హెలికాప్టర్ల సాయం కూడా అడిగామన్నారు. ఎన్‌జీఆర్ఐ నిపుణులు ప్రొఫెసర్ తివారీ, ధన్‌బాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ సహకారం కూడా తీసుకుంటామన్నారు. జులై 12 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, వారం రోజుల్లో పూర్తి చేస్తామన్నారు."44 కి.మీ ఎస్ఎల్‌బీసీ సొరంగం మధ్యలో గాలికూడా చొరబాటుకు అవకాశం లేకుండా నిర్మాణం చేపట్టారు. ఇరుక్కు పోయిన టీబీఎం తీయడానికి సాధ్యం కాదు కాబట్టీ .. పక్క నుంచి సొరంగం తవ్వకం చేపడతాం. సీతారామ, దేవాదుల ఇంకా పెండింగ్‌లో ఉన్న అన్ని టన్నెల్ ప్రాజెక్టులకు కొత్త టెక్నాలజీ ఉపయోగించి పూర్తి చేస్తాం" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని హైకోర్టులో 4 పిటిషన్లు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టులో నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీజీపీఎస్సీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపికైన అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది.

గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ రోజు విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపికైన అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## ప్రధానితో భేటీ కావాలంటే ఆర్టీపీసీఆర్ టెస్టు తప్పనిసరి!

మొదటిపేజీ తరువాయి
దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య 7వేలు దాటింది. దేశంలో కేసులు పెరుగుతుండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ని కలిసే మంత్రులు, ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంఓ సూచించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన అధికారిక తాజా డేటా ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, దిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదని.. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## కాళేశ్వరం డాక్యుమెంట్లన్నీ బయటపెడతా: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు.

ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు.

## కాళేశ్వరం కమిషన్ ఎదుట ముగిసిన కేసీఆర్ విచారణ

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

**ఆనకట్టల నిర్మాణంపై నిర్ణయం ఎవరిది.. ప్రశ్నించిన కమిషన్**

విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే ఆనకట్టల నిర్మాణం జరిగిందని కేసీఆర్ బదులిచ్చారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం జరిగిందని.. అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు.

కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించిన కేసీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు. కాలు జారి కిందపడటంతో గాయపడి సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో పల్లా చికిత్స పొందుతున్నారు. భారాస నేతలతో కలిసి యశోద ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పలువురు భారాస నేతలు పల్లాను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## జమ్మూకశ్మీర్‌లో చేపట్టే ప్రాజెక్టుల్లో నిల్వ సామర్థ్యం పెంపు..!

మొదటిపేజీ తరువాయి
జమ్మూకశ్మీర్‌లో హైడ్రో పవర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెంపుపై ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని కేంద్ర విద్యుత్తుశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తెలిపారు. నిర్మాణ ప్రతిపాదనల్లో ఉన్న ప్రాజెక్టుల్లో అంతకుమించి ఇప్పుడు ఎటువంటి మార్పులు చేయడం లేదని చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.

"సింధు జలాల ఒప్పందం విషయానికి వస్తే.. ప్రతిపాదనల్లో ఉన్న ప్రాజెక్టుల్లో ఎటువంటి మార్పులు లేవు. ఎందుకంటే వీటి సాంకేతిక అంశాలు ఇప్పటికే నిర్ణయించేశారు. కొన్ని ప్రాజెక్టులు ప్రారంభ దశలోనే ఉన్నాయి. వాటిల్లో విద్యుత్తు ఉత్పత్తిని ఎక్కువగా చేసేందుకు మరింత నీటినిల్వ సామర్థ్యం పెంచవచ్చు" అని తెలిపారు.

ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం పాక్‌తో ఉన్న సింధుజలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. వాస్తవానికి ఈ ఒప్పందం కారణంగానే ఇన్నాళ్లూ సింధు, దాని ఉప నదులపై భారత్ హైడ్రోఎలక్ట్రిక్ ప్లాంట్ల నిర్మాణం కష్టంగా మారింది. దీంతోపాటు నీటినిల్వ సామర్థ్యం పెంచడం కూడా ఇబ్బందికరంగా మారింది. కానీ, ఇప్పుడు ఒప్పందాన్ని నిలిపివేయడంతో.. కొత్త ప్రాజెక్టులతో పాటు నీటి నిల్వను కూడా పెంచే అవకాశం లభించింది.

ప్రస్తుతం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ జమ్మూకశ్మీర్‌లో నాలుగు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులను ఆమోదించింది. కానీ, ఇవి ఇంకా నిర్మాణ పనులను ప్రారంభించాల్సి ఉంది. వీటిల్లో సింధుపై న్యూ గందర్బాల్ ప్రాజెక్టు, చీనాబ్‌పై కిర్థాయ్-2, సవల్‌కోట్, జీలంపై ఉరి-1,2 ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయి.

సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులు (ఎమ్ఏఎఫ్)గా ఉంది. సింధు నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. వీటి సామర్థ్యం 135 ఎంఏఎఫ్‌గా ఉంది. ఈ నదీ జలాల వినియోగ సమాచారాన్ని పంచుకోవడానికి ఒప్పందం కింద ఓ సహకార యంత్రాంగాన్ని నెలకొల్పారు.

# భగవద్గీత పుస్తకం కాదు .. మన పరిచయం

**- చిలుకమట్టి రమణమూర్తి**

- రిటైర్డ్ AGM, తెలంగాణ గ్రామీణ బ్యాంక్
- మానవ గీత .. భగవద్గీత

మానవ జీవితాన్ని మహోన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి మార్గనిర్దేశం చేసే పరమ పవిత్ర గ్రంథం శ్రీమద్భగవద్గీత.కౌరవ పాండవుల మధ్యన జరిగిన కురుక్షేత్ర సంగ్రామానికి ముందు యుద్ధరంగంలో ఉన్న బంధుమిత్రులను చూసి విషాదానికి లోనైన అర్జునుడికి పరమాత్ముడైన శ్రీ కృష్ణ భగవానుడు స్వయంగా చేసిన కర్తవ్యబోధనే భగవద్గీత.అయితే భగవద్గీత సంస్కృత భాషలో ఉండడం వలన సామాన్య జనులకు కఠినంగా అనిపించడంతో చాలామంది గీతా పఠనానికి దూరంగా ఉండిపోతున్నారు.గీత యొక్క మాధుర్యాన్ని మరియు దాని సారాంశాన్ని సామాన్య జనాలకు తెలియపరచుటకు ఎంతోమంది మహానుభావులు వివిధ సంస్థల ద్వారా కృషి చేస్తున్నారు.అలాంటి మహానుభావులలో ముఖ్యులైన పరమ పూజ్య స్వామీ గోవిందదేవ్ గిరి జీ మహరాజ్, శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి, గారు స్థాపించిన "గీతా పరివార్" సంస్థ సరళమైన పద్ధతిలో శ్రీమద్భగవద్గీతను ప్రపంచ వ్యాప్తంగా జనులందరికీ నేర్పించే మహాయజ్ఞాన్ని నిర్వహిస్తున్నది.

**- "శ్రీమద్భగవద్గీత చదవండి, చదివించండి, జీవితంలో అన్వయించండి" అనే నినాదం తో భగవద్గీతను ఆన్లైన్ లో "గీతా పరివార్" సంస్థ ఉచితంగా నేర్పుతున్నది.**







- భగవద్గీత నేర్చుకునే ఆసక్తి కలవారికి ఉచిత ఆన్‌లైన్ తరగతుల ద్వారా భగవద్గీత 18 అధ్యాయాలు శుద్ధ సంస్కృత ఉచ్చారణతో చదవడం నేర్పుతున్నారు.

- వారానికి 5 రోజులు (సోమవారం నుండి శుక్రవారం వరకు), ప్రతి రోజు 40 నిమిషాలు "జూమ్" ఆప్ ద్వారా తరగతులు నిర్వహిస్తారు

- సాధకుల సౌలభ్యం ప్రకారం 21 టైమ్ స్లాట్ ల నుండి నేర్చుకునే సమయాన్ని ఎంపిక చేసుకోవచ్చు (ఉదయం 4:00 గం? నుండి రాత్రి 2:00 గం? వరకు %×ూ)

- గీత తరగతులు 13 భాషల్లో అందుబాటులో ఉన్నాయి (తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మరాఠీ, గుజరాతీ, మలయాళం, కన్నడ, తమిళ్, బెంగాలీ, ఒరియా, నేపాలీ, అస్సామీ, సింధీ)

- నిత్య దైనందిన జీవితంలో భగవద్గీతను ఆచరించుటకు, చాలా సులభమైన మరియు ఆసక్తికరమైన వారాంతపు గీత అర్థ వివేచనము ప్రతి శనివారం మరియు ఆదివారం హిందీ, ఇంగ్లీష్ భాషలలో ఉంటుంది. ఈ అర్థవివేచన ద్వారా ప్రతివారం నేర్చుకున్న శ్లోకాలయొక్క అర్థాన్ని వాటిలోని పరమార్థాన్ని వివరిస్తారు

- మీ మొబైల్/కంప్యూటర్ ద్వారా అప్లికేషన్ ఫారము పూరించి తరగతులలో చేరవచ్చు

- గీతా పరివార్ ఉచిత తరగతులలో చేరుటకు లింక్ http://joingeeta.com

"గీత చదవండి, చదివించండి, జీవితంలో అన్వయించండి"

# వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి సీజీఆర్ఎఫ్ లోకల్ కోర్టులు

- సీజీఆర్ఎఫ్-2, నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**






వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి సీజీఆర్ఎఫ్ లోకల్ కోర్టులు నిర్వహిస్తున్నామని, అందుకు విద్యుత్ అధికారులు, సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని సీజీఆర్ఎఫ్-2, నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ అన్నారు.బుధవారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ పరిధిలోని 33/11 వట్టి వాగు ప్రాంతంలో ఉన్న సబ్ స్టేషన్ లో లోకల్ కోర్టు నిర్వహించారు.

ఈసందర్భంగా విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సంబంధించి ఏర్పాటు చేసిన పరిష్కార వేదిక-లోకల్ కోర్టు ఫోరమ్ చైర్ పర్సన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు వినియోగారుల సమస్యను లోతుగా పరిశీలించి వెనువెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని, ఉపేక్షిస్తే, అలసత్వం ప్రదర్శించిన ఉద్యోగులపై కఠినమైన చర్యలుంటాయని హెచ్చరించారు.వినియోగదారుల పట్ల జవాబుదారీ తనంతో ఉండాలని, అన్ని విధ్యుత్ కార్యాలయాల ముందర పౌర సేవా పత్రం అతికించాలని, ఇంజనీర్లు, సిబ్బంది చరవాణి నంబర్లను గోడలపై రాయించాలని ఆదేశించారు.రైతులు, వినియోగారులు విద్యుత్ ఆదా కొరకు తమ వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని, ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.లోకల్ కోర్టు లో ఒక్క పిర్యాదు కూడా నమోదు కాలేదని, భవిష్యత్తులో సిజిఆర్ఎఫ్ లోకల్ కోర్టు ల గురించి వినియోగదారుల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ మెంబర్ టెక్నికల్ రామకృష్ణ, మెంబర్ ఫైనాన్స్ కిషన్, జగిత్యాల ఎస్ఈ షాలియా నాయక్, మెటుపల్లి డిఈ గంగారాం, ఏడీఈ లు మనోహర్, రఘుపతి, ఏఈలు రవి, ప్రదీప్, శివకుమార్, శ్రీనివాస్, అజయ్, మెటుపల్లి సబ్ డివిజన్ పరిధిలోని మూడు సెక్షన్ల వినియోగదారులు, రైతులు పాల్గొన్నారు.

# ఇల్లే పాఠశాల .. తల్లిదండ్రులే గురువులు

- కోరుట్ల శిశు మందిర్ నూతన తరగతి గదులను ప్రారంభించిన విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి కోరుట్ల టౌన్**

శ్రీ సరస్వతీ శిశు మందిరం, కోరుట్ల పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం నిన్న తేదీ 11-06-2025 బుధవారం రోజున మాన్య శ్రీ లింగం సుధాకర్ రెడ్డి, విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి గారి చేతుల మీదుగా జరిగింది.ముందుగా ఉదయం పాఠశాలలో గాయత్రి యజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి సందర్భంగా డాక్టర్ వేముల ప్రభాకర్ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్త గా వచ్చిన శ్రీ లింగం సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ .. మన సంస్కృతి సంప్రదాయాలతో పాటు దేశభక్తి మిళితం చేసి విద్యాబోధన జరుగుతుందని ఇలాంటి శిశు మందిరం పాఠశాల లను ఎక్కడ ఉన్నా సమాజంలో అందరూ ఆదరించాలని, వాటి అభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు.విద్య తో పాటు వ్యక్తిగత శీలాన్ని,జాతీయ శీలాన్ని విద్యార్థులకు బోధించే శిశు మందిరాల అవసరం ఉందని సుధాకర్ జీ అన్నారు.

- కోరుట్లలో CBSE పాఠశాల,కళాశాల ఏర్పాటు చేయాలి

ఎంతోమంది ఆకారంతో కోరుట్లలో శిశు మందిరం కు సంపూర్ణ సౌకర్యాలు సమకూరాయని, ఇప్పుడు కోరుట్లలో CBSE సిలబస్ తో పాఠశాల,కళాశాలల ఏర్పాటు చేయాల్సిన అవసరముందని అన్నారు. కోరుట్లలో CBSE ఏర్పాటుకు తగిన అవకాశాలున్నాయని అన్నారు.అందరు సహకారం




తీసుకుని శిశు మందిరాల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తగిన కృషి చేయాలని అన్నారు.తల్లిదండ్రులే పిల్లలకు మొదటి గురువులు, ప్రతి ఇల్లు ఒక పాఠశాలగా రూపొందాలి అని అన్నారు. విద్యార్థులలో సంస్కారాలు పెంచి,

మన సమాజంలో జీవన విలువలు పెంచేలా సరస్వతీ శిశు మందిరాలు నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న శ్రీ బూరుగు సత్యనారాయణ గౌడ్, ఆదర్శ ఆటో మోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గారు మాట్లాడుతూ .. తాను కూడా గతంలో కోరుట్ల శిశు మందిరం పాఠశాలలో చదివానని,పూర్వ విద్యార్థి గా తనవంతుగా సామాజిక బాధ్యతగా తను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి గాను భవన నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించడం ఆనందంగా ఉందని అన్నారు.అలాగే శ్రీ పతాకమూరి శ్రీనివాస్ రావ్ ,శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి గారు మాట్లాడుతూ ఇట్టి శిశు మందిరం పాఠశాల దిన దినాభివృద్ధి చెందడంలో పూర్వ విద్యార్థుల మరియు సమాజంలో ఎంతో మంది కృషి ఉందని వీటిని మరింత అభివృద్ధి చేయాలని, పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని చెప్పడం జరిగింది.అలాగే ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న శ్రేయోభిలాషులు నూతన భవన నిర్మాణం కొరకు కొత్త సురేష్ గారు ఒక లక్ష రూపాయలు,వనతడుపుల





రవికుమార్ గారు ఒక లక్ష రూపాయలు, బండారు రాజేశ్వర్ గారు ఒక లక్ష రూపాయలు, రేగుంట రాజేంద్ర ప్రసాద్ గారు ఒక లక్ష రూపాయలు, ఇందూరి సత్యం గారు 50 వేల రూపాయలు తమ వంతుగా నూతన భవన నిర్మాణం కొరకు ఆర్థిక విరాళాలు అందివ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది బొడ్ల శ్రీనివాస్ గారు, పూర్వ ప్రధానాచార్యులు బండారి కమలాకర్ గారు, పాఠశాల ప్రబంధ కారిణి మరియు సమితి సభ్యులు డాక్టర్ వేముల రవికిరణ్, వడ్లకొండ రాజగంగాధర్, చెట్పల్లి శంకర్, వనపర్తి చంద్ర మోహన్,ఎలిమిల్ల మనోజ్ కుమార్, అందె శివ ప్రసాద్,నీలి శ్రీనివాస్ ,ముదిగొండ రాజేశం, బీమనాతి రాజ గంగారాం, పిస్క రమేష్, కొండబత్తిని అమర్ నాథ్, కొత్త సందీప్, తాటికొండ విశాల్ మరియు పుర ప్రముఖులు,పూర్వ ఆచార్యులు, విద్యార్థులు, పోషకులు మరియు ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ మరియు ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణానికి విరాళం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

మెట్ పల్లి పట్టణంలోని శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో భాగంగా గుంటుక గంగారాం కుమారుడు శ్యాంసుందర్, బుధవారం రూ. 50, 116 విరాళంగా ఇచ్చారు. భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో రాజ పోషకులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది.
శ్యాం సుందర్ ను సంఘ నాయకులు అభినందించి,సత్కరించారు.

## మెటుపల్లి లో అమ్మ మాట అంగన్వాడి బాట

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**




మెట్ పల్లి పట్టణ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల అంగన్వాడి సెంటర్ కాశిబాగు, ఇందిరా నగర్, ముస్లిం పుర సెంటర్లో బడి బాట కార్యక్రమం సాగింది. మెట్పల్లి సీడీపీఓ మనేమ్మ ఆదేశానుసారం బుధవారం అంగన్వాడి సెంటర్లలో "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంలో భాగంగా తల్లులు పిల్లలతో కాలనీలలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్ లకు తీసుకురావాలని తల్లులకు అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ అవగాహన కల్పించారు.

# నిరాదరణ కాదు .. వాత్సల్యం చూపండి

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్**

మిషన్ వాత్సల్య స్పాన్సర్ షిప్ పథకానికి అర్హులైన అనాథ చిన్నారులు, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తున్న వారు. తల్లి వితంతువైనా, విడాకులు తీసుకున్న లేదా కుటుంబ నిరాదరణకు గురైన పిల్లలు.తల్లిదండ్రులు ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నా, ప్రాణాంతక వ్యాధులకు గురైన వారు, ఆర్థికంగా సంపాదన లేని నిస్సహాయ స్థితిలో ఉన్న తల్లిదండ్రుల పిల్లలు, బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం సంరక్షణ అవసరమైన పిల్లలు, ప్రకృతి వైపరీత్యాలతో సర్వం కోల్పోయిన పిల్లలు, బాలకార్మికులు, వీధి బాలలు, బాల్య వివాహ, ఫోక్సో కేసు బాధితులాంటి పునరావాసం అవసరమైన వారికి ఈ పథకంలో నెలకు నాలుగు వేల రూపాయాల ఆర్థిక సాయం అందిస్తారు.

- ఈ పిల్లలకు చేకూరే ప్రయోజనాలు

పద్దెనిమిది ఏండ్లు నిండని చిన్నారుల కోసం కేంద్ర శిశు సంక్షేమ శాఖ 'మిషన్ వాత్సల్య స్పాన్సర్ షిప్ స్కీం' పథకం అమలు చేస్తోంది.ఈ స్కీం ద్వారా అర్హులైన చిన్నారులకు 18 ఏండ్లు వచ్చేంత వరకూ ప్రతి నెలా రూ.4 వేలు సాయంగా అందిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో ఏటా రూ.92 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.72 వేలు ఆదాయం కలిగిన వారే అర్హులు. 18 ఏండ్లు వచ్చేంత వరకూ స్కీంలో లబ్ధిదారులుగా ఉంటారు. ఆ






తర్వాత ఆటోమేటిక్ గా స్కీం నుంచి తొలగించేస్తారు. ఈ స్కీంలో అప్లయ్ చేసుకోవడానికి డెడ్ లైన్ అంటూ ఏమీ లేదు. వసతి గృహాల్లో చేరినా అనర్హులుగా పరిగణిస్తారు. లబ్దిదారుల సంఖ్యలో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు ఉంటాయి.

- మేడ్చల్ జిల్లా లో

జిల్లాలో అనేక మంది పథకానికి దరఖాస్తులు చేసుకున్నప్పటికీ లబ్దిదారుల ఎంపిక నామమాత్రంగానే ఉంది.అర్హులను ఎంపిక చేయడంలో స్పాన్సర్ షిప్ కమిటీ సరైన చర్యలు తీసుకోవడంలేదని అపవాదును మూటగట్టుకుంటోంది.కాగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో వాత్సల్య పథకానికి 1058 మంది దరఖాస్తు చేసుకోగా, 513 మందిని మాత్రమే పథకానికి ఎంపిక చేశారు. అదేవిధంగా 2023- 24 లో 843 మంది దరఖాస్తు చేసుకోగా, 412 మందిని మాత్రమే ఎంపిక చేశారు. అంతకు ముందు 2021-22, 2022-23 ఈ రెండు ఆర్థిక సంవత్సరాలలో 50 లోపే లబ్దిదారులను ఎంపిక చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

- కరువైన వాత్సల్యం

వాత్సల్య స్కీం 2011 నుంచి అమలవుతున్నా పెద్దగా ప్రాచుర్యంలోకి రాకపోవడంతో లబ్దిదారులైన చిన్నారుల సంఖ్య తక్కువగా ఉంటోంది.ఈ స్కీంలో ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వందల్లోనే లబ్దిదారులు ఉన్నారు. ఇటీవలే ఈ స్కీం గురించి ప్రచారం పెరుగుతుండటంతో అప్లికేషన్ల సంఖ్య పెరుగుతోంది. కానీ లబ్దిదారుల కోటాను పెంచితే మరింత మందికి మేలు జరుగుతోందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. గ్రామ,వార్డు స్థాయిలో సచివాలయం, ఉపాధ్యాయులు, అంగన్ వాడి సిబ్బంది, వాలంటీర్లకు బాలల కోసం పనిచేస్తున్న ఇతర సిబ్బందిని భాగస్వామ్యం చేసి, విస్తృతంగా ప్రచారం చేయాలని పలువురు కోరుతున్నారు.ఈ ఆరోపణలకు మేడ్చల్ జిల్లా డిసిపిఓ శ్రీ ఇంతియాజ్ గారు వివరణ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వం కేటాయించే కోటాకు అనుగుణంగానే లబ్దిదారులను ఎంపిక చేస్తున్నాం. లబ్దిదారులను స్పాన్సర్ షిప్ కమిటీ ఎంపిక చేస్తోంది. అనాథ, నిరాదరణకు గురైన, నిస్సహాయ అనాథ పిల్లలకు ముందుగా ప్రాధాన్యత ఇస్తాం. ఆ తర్వాత ఆర్థిక స్థోమత లేని సింగిల్ పేరెంట్స్ పిల్లలను ఎంపిక చేస్తాం అని అన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
గురువారం జూన్ 12 2025

# ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని మాంగళ్య షాపింగ్ మాల్ సీజ్




- భవనానికి ఆక్యుపేన్సి సర్టిఫికెట్ లేకుండా మాల్ నిర్వహణ

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని మాంగళ్య షాపింగ్ మాల్ సీజ్ భవనానికి ఆక్యుపేన్సి సర్టిఫికెట్ లేకుండా మాంగల్య షాపింగ్ మాల్ నిర్వహిస్తున్న యాజమాన్యం మాంగళ్య షాపింగ్ మాల్‌ను సీజ్ చేసిన జీహెచ్ఎంసీ సర్కిల్ 15 టౌన్ ప్లానింగ్ అధికారులు వివరాలు అడిగినా సమాధానం చెప్పకుండా వెళ్లిపోయిన జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు జీహెచ్ఎంసీ 1955 అండర్ సెక్షన్ 461 (ఏ) ప్రకారం మాంగల్య షాపింగ్ మాల్‌ను సీజ్ చేసిన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు

# టీపీసీసీ నూతన ఉపాధ్యక్షునికి ఉప్పల్ ప్రజాప్రతినిధుల అభినందనలు..

- ఘనంగా సన్మానం చేసిన మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి.



**కాప్రా జూన్ 11 కరపత్రం ప్రతినిధి**

ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నియమితులైన జీహేచ్ ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ నిలి కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు , జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్, నరసింహ, సాయి నితీష్, రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గారు, ,ఉప్పల్ ఏ బ్లాక్ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళి గౌడ్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బౌరంపేట కృష్ణ గారు, EX నేషనల్ యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి గారు తదితరులు పాల్గొన్నారు

# కిరాణం తీసుకునే లోపే బండి కొట్టేశాడు..!



- బైకు ఎలా దొంగిలించాడో సీసీ పక్కీలో చూస్తే షాక్ ..

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

వామ్మో వీడు మామూలోడు కాదు నిర్లక్ష్యానికి నిండు పరిహారం దొంగల చాతుర్యం అనుకోవాలా బాధితుల నిర్లక్ష్యం అనుకోవాలి తెలియలేదు కానీ అందరూ చూస్తుండగానే క్షణాల్లో ఓ స్కూటీని దొంగ చాకచక్యంగా దొంగిలించాడు. అతడు దొంగిలించిన స్టైల్ చూస్తే దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అవుతుంది. షాద్ నగర్ పట్టణంలోని పరమేశ్వర థియేటర్ రోడ్డులో రెహ్మాన్ షోరూం ఎదురుగా సంధ్యా కిరాణా షాప్ లో కిరాణా సరుకులు కొంటున్న యువకుడు కిరాణా కొట్టు ముందు కొద్దిసేపు స్కూటీ ఆపి సామాన్లు తీసుకుంటుండగా ఓ వ్యక్తి ఆ స్కూటీకి తాళం చూసి రెండు చక్కర్లు కొట్టి మూడో చక్కర్ లో దర్జాగా స్కూటీ పై ఎక్కి బాలాజీ స్వీట్ హౌస్ గల్లి నుంచి పరారయ్యాడు. వీడు మామూలోడు కాదు క్షణాల వ్యవధిలో బైకును అపహరించి తీసుకోవడంతో ఇప్పుడు బైకు కోల్పోయిన బాధితుడు లబోదిబోమంటున్నాడు. వీలైనంతవరకు ఈ వీడియో పోస్ట్ చేసి స్కూటీ దొరికే వరకు అందరికీ షేర్ చేయండి. ప్రజలు కూడా తమ వాహనాలను పార్కు చేశాక తాళం చెవులు దానికి పెట్టకుండా జాగ్రత్తగా లాక్ చేసిన తర్వాత వెళ్లిపోవాలి. నిర్లక్ష్యానికి నిండు పరిహారం చెల్లించుకున్నట్టు ఉన్న ఈ సంఘటన చూసి మారాలి....

# హీరో నిఖిల్ సినిమా షూటింగ్లో భారీ ప్రమాదం

**మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి**



ది ఇండియన్ హౌస్ సినిమా షూటింగ్లో ఘటన శంషాబాద్ సమీపంలో సముద్రం సీన్స్ తీసేందుకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ పగిలిపోవడంతో లొకేషన్ మొత్తం వరద అసిస్టెంట్ కెమెరామెన్ కు తీవ్ర గాయాలు.. మరికొంత మందికి గాయాలు

# కర్ణాటక మహర్షి వాల్మీకి కార్పొరేషన్ స్కామ్‌లో వివేక్ వెంకట్ స్వామి పేరు?



**కర్ణాటక జూన్ 11 కరపత్రం ప్రతినిధి**

కర్ణాటకలో ఎమ్మెల్యేలపై ఈడీ దాడులు మహర్షి వాల్మీకి కార్పొరేషన్ స్కామ్‌లో ఈడీ దూకుడు బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, కంప్లి ఎమ్మెల్యే జేఎన్ గణేన్ నివాసాలలో కొనసాగుతున్న ఈడీ దాడులు ఈ స్కాంలో నూతన తెలంగాణ మంత్రి వివేక్ వెంకట్ స్వామి పేరు కూడా ఈడీ చేర్చినట్టు సమాచారం

# వచ్చే ఎన్నికల్లో 40 మంది టీడీపీ ఎమ్మెల్యేలు ఓడిపోతారు:



- KK సర్వే అధికారపార్టీ ఎమ్మెల్యేల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు

**అమరావతి జూన్ 11 కరపత్రం ప్రతినిధి**

ఏపీ రాష్ట్రంలో కూటమి అధికారం వచ్చి ఏడాది పూర్తయిన విషయం తెలిసిందే. అయితే తాజాగా కూటమి ఏడాది పాలనపై కేకే సర్వే గ్రామస్థాయిలో సర్వే నిర్వహించింది. ఈ సర్వేకి సంబంధించి తాజాగా సంచలన విషయాలు బయటపెట్టింది. 2029లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ పార్టీ నుండి కొత్తగా గెలిచిన 40 మంది ఎమ్మెల్యేలు ఓడి పోతారని వెల్లడించింది. కాగా, గత ఎన్నికల్లో కేకే సర్వే అంచనాలు సంచలనం సృష్టించిన సంగతి విదితమే.

# 'డ్రగ్స్' కేసులో .. ప్రముఖ సింగర్ .. 'మంగ్లీ'..

- బర్త్డే సందర్భంగా హైక్లాస్ మందు , విందు పార్టీ ఏర్పాటు....
- చేవెళ్ల పీఎస్ లో మంగ్లీ పై ఎఫ్ ఐ ఆర్



**చేవెళ్ల రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ జూన్ 11 కరపత్రం ప్రతినిధి**

పేదరికం లో వున్నప్పుడే విలువలు, సంప్రదాయాలు.... డబ్బు వస్తే అన్ని అడ్డ దారులే, జీవితమే వ్యసనాల మయం ) గతంలో ఈ ఫోక్ సింగర్ మంగ్లీని శ్రీ వెంకటేశ్వరభక్తి ఛానల్ సలహాదారుగా నియమించిన ఏపీ -YCP వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్కార్. బర్త్ డే సందర్భంగా పలువురికి హై క్లాస్ మందు పార్టీ ఏర్పాటు చేసిన ఫోక్ సింగర్ చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో బర్త్ డే పార్టీ. నిర్వహణ చేసిన వైనం స్థానికుల ఫిర్యాదుతో రిసార్ట్‌పై పోలీసుల దాడులు చేసిన చేవెళ్ల పోలీసులు.- విదేశీ మద్యం సీజ్.. పలువురిని అదుపులోకి తీసుకున్నారని వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు, పలువురికి గంజాయి పాజిటివ్ అని తేవడంతో.. ఫోక్ సింగర్ మంగ్లీ తోపాటు పలువురిపై చేవెళ్ల పీఎస్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు

# ఇకపై గవర్నమెంట్ పాఠశాలల్లో కూడా నర్సరీ, LKG, UKG తరగతులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రీప్రైమరీ తరగతులు
- 210 స్కూల్స్‌లో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభానికి అనుమతి ఇచ్చిన పాఠశాల విద్యాశాఖ
- నర్సరీ, LKG, UKG విద్యార్థులను చేర్చుకోవాలని ప్రభుత్వం ఆదేశం

15 సైబర్ వలకు చిక్కిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు..

- 1కోటి 20 లక్షల 80వేలు లూటీ చేసిన సైబర్ నేరగాళ్లు.

**తిరుపతి జూన్ 11 కరపత్రం ప్రతినిధి**



తిరుపతి నవోదయ కాలనీకి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు అకౌంట్ నుండి కాజేసిన వైనం. ఢిల్లీ కెనరా బ్యాంకులో మీ అకౌంట్ తో సదాకత్ ఖాన్అనే వ్యక్తి ఉపయోగించి మానవ అక్రమ రవాణాకు జరుగుతుంది. నేను సిబిఐ అధికారిని అంటూ వాట్సప్ కాల్. మీ ఖాతాల వివరాలను తెలపండి లేదంటే మీపై ఎన్ఐఏ, ఈడి, సిఐడి, ఎన్ సి టి అధికారులకు చెబుతానంటూ బెదిరింపులు. అకౌంట్ వివరాలు బాధితుడు చెప్పడంతో 6సార్లు ట్రాన్సాక్షన్ తో 1కోటి 20 లక్షల 80 వేలు కాజేసిన సైబర్ కేటుగాళ్లు. మోసపోయానని తెలుసుకున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు సైబర్ డెస్క్ 1930కు ఫిర్యాదు. అలిపిరి పోలీస్ స్టేషన్లో బాధితుడు సంప్రదించడంతో కేసు నమోదు చేసిన అలిపిరి సిఐ రామ్ కిషోర్.

# సికింద్రాబాద్ నుంచి ఢిల్లీకి 'వందే భారత్ స్లీపర్'



**సికింద్రాబాద్ జూన్ 11 కరపత్రం ప్రతినిధి**

సికింద్రాబాద్ నుంచి ఢిల్లీకి వందే భారత్ స్లీపర్ నడిపేందుకు రైల్వేశాఖ ప్లాన్ చేస్తోంది. 1667కి.మీ దూరాన్ని ఈ రైలు ఒక్క రోజులోనే చేరనుంది. ఢిల్లీలో రాత్రి 8.50కు బయల్దేరే ఈ రైలు తర్వాతి రోజు రాత్రి 8 గంటలకు సికింద్రాబాద్ రానుంది. థర్డ్ AC ధర - 3600, సెకండ్ AC - 4800, ఫస్ట్ AC -6వేలు వరకూ ఉండొచ్చు. ఆగ్రా, గ్వాలియర్, ఝాన్సీ, భోపాల్, ఇటార్సి, నాగ్పూర్, బల్లార్ష, కాజీపేట స్టేషన్లలో ఈ రైలు ఆగనుంది.

# భార్య వివాహేతర సంబంధం.. ఆత్మహత్య చేసుకున్న భర్త

- నువ్వు నాకు వద్దు.. చచ్చిపో అన్న భార్య..
- అవమానంగా భావించి మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న భర్త



**రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 11 కరపత్రం ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండలో హరీశ్ (36)కు కరీంనగర్ జిల్లా బద్దిపెల్లి గ్రామానికి చెందిన కావేరితో 2014లో వివాహం జరగగా.. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు హరీశ్ ఉపాధి కోసం దుబాయి వెళ్లగా.. అతడి భార్య వివాహేతర సంబంధం పెట్టుకోగా, ఈ విషయంలో ఫోన్లో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది దీంతో ఈ నెల 8న హరీశ్ దుబాయి నుంచి తడగొండకు వచ్చిన క్రమంలో 'నువ్వు నాకు వద్దు.. చచ్చిపో.. నేను రక్షణ్ తోనే ఉంటా' అని భర్తతో తేల్చిచెప్పిన కావేరి దీంతో మనస్తాపం చెంది బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఓ వ్యవసాయ బావిలో ఆత్మహత్య చేసుకున్న హరీశ్ హరీశ్ తల్లి ఫిర్యాదు మేరకు కావేరి, రక్షణ్ పై కేసు నమోదు చేసిన పోలీసులు

# కోరుట్ల బాలికల పాఠశాలలో పారిశుద్ధ్యం సహాయకులకు శిక్షణ



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులకు పాఠశాల పారిశుధ్యం సహాయకులకు (స్కావేంజర్స్) కి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలు, బాల , బాలికల మూత్రశాలలు, తరగతి గదులు , చెట్లు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు.

# గ్రామాలలో బడిబాట



- ఫకీర్ కోండాపుర్, బడిబాట లో ఉపాధ్యాయులు

**- గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోధూర్, తిమ్మాపూర్, తిమ్మపుర్ తండ,యామాపుర్, ఫకీర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, మూలరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్,వర్షకొండ, డబ్బ, అమ్మక్కపేట, ఎర్రాపూర్ ,ఇబ్రహింపట్నం,కేశాపుర్ ,కోజన్ కోత్తుర్ గ్రామలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లా ఉపాధ్యాయులు బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పాఠశాల లలో ఉండే మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై విధ్యర్దుల సంఖ్య పెంపు కు కృషి చేస్తున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందాలు తదితరులు పాల్గొన్నారు.